# నాణ్యమైన చదువులే ప్రగతికి పునాది

ఆచార్య గొల్లు సూర్యనారాయణ

ఎమెస్కో

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | ఆహ్వానించదగిన పరిణామం | 15 |
| 2. | జాతి భవితవ్యానికి వెలుగురేఖ విద్య | 16 |
| 3. | విజ్ఞానానికి- వికాసానికి - ఉపాధికి ఆలంబన విద్య | 29 |
| 4. | విద్యావిధానం- దానిస్థితిగతులు | 32 |
| 5. | రాశి ఘనం- వాసికి గ్రహణం | 38 |
| 6. | పునాది లేని చదువు... వట్టి బరువు | 42 |
| 7. | దిగజారుతున్న పై చదువులు | 46 |
| 8. | సున్నా మార్కుల ఉన్నత విద్య | 50 |
| 9. | సాంకేతిక మిథ్యారంగం | 55 |
| 10. | పునాది స్థాయిలోనే బీటలు | 59 |
| 11. | పునాది నుంచే చదువుకు చెద | 64 |
| 12. | బడి చదువు బండిసున్నా... | 69 |
| 13. | నాణ్యత డొల్ల... ఉపాధి కల్ల | 73 |
| 14. | కూడు పెట్టేదే కూసువిద్య! | 78 |
| 15. | ఎడారి చదువుల్లో ఉపాధి మరీచికే | 83 |
| 16. | నైపుణ్యాలు నేర్పే విద్యే చుక్కాని | 88 |
| 17. | ప్రమాణాలు పతనమై .. ఉన్నత విద్య రుజాగ్రస్తం | 93 |

| | | |
|---|---|---|
| 18. | నైపుణ్యాలు లేకనే నిరుద్యోగ భారతం | 98 |
| 19. | 'పట్టా'లపైకి ఉన్నత విద్య | 103 |
| 20. | బడికి కట్టుబడి.. | 107 |
| 21. | విద్యే ప్రగతికి సోపానం | 110 |
| 22. | ఎన్నాళ్లీ 'ప్రాథమిక' దురవస్థ? | 116 |
| 23. | పునాది పటిష్ఠతే దేశ భవిత | 120 |
| 24. | పసలేని విద్యతో ప్రగతి మిథ్య | 126 |
| 25. | విలువల్లేని చదువులు | 130 |
| 26. | ఉపాధి చూపే విద్యే చుక్కాని | 134 |
| 27. | నిధుల లేమి – కొరవడిన హామీ | 137 |
| 28. | జారుడు మెట్లపై విద్యారంగం | 140 |

# ఆహ్వానించదగిన పరిణామం

**వ్య**క్తి వికాసానికి, తద్వారా జాతి బహుముఖ అభ్యున్నతికి దోహదపడని చదువులు నిష్ప్రయోజనం. పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో కొన్ని దేశాలు ముందుకు దూసుకుపోవడానికి కారణం విద్యావిషయకంగా ప్రదర్శించే ప్రత్యేక శ్రద్ధాసక్తులేనని అమర్త్యసేన్ సూత్రీకరించారు. సరైన మార్గదర్శకత్వం లోపించి విద్యా రంగంలో భారత్ అడుగులు తడబడ్డాయి. దానిని సవరించే విధంగా కేంద్ర పథకం ఉంటే సంతోషించాల్సిందే. దేశ కాలమాన పరిస్థితులకు అనువైన విద్యావిధానం సామాజిక అభ్యున్నతికి పట్టుగొమ్మగా భాసిస్తుంది. సమకాలీన సామాజిక స్థితిగతులను, సరికొత్త సవాళ్ళను మదింపువేసి పాఠశాలలు, కళాశాలల్లో నూతన పాఠ్యాంశాలపై ఎన్‌సీఈఆర్‌టీ రూపొందించిన విపుల పత్రం ఆహ్వానించదగ్గ పరిణామం. విద్యారంగాన సమూల ప్రక్షాళన చేపట్టవలసిన తరుణంలో స్కూళ్ళలో సంస్కృతాన్ని ఖచ్చితంగా బోధించేలా చూస్తామని, వేదోపనిషత్తులను పాఠ్యాంశాల్లో చేర్చుతామని కేంద్ర మానవ వనరుల మంత్రి మురళీ మనోహర్ జోషి పేర్కొనడం మాత్రం దారుణం. ఇప్పుడు కావాల్సింది స్వదేశీ గుబాళింపులు కాదు. విద్యార్థులలో అవగాహన, ఆలోచన పురివిప్పేలా ప్రాథమిక విద్యను సరికొత్త పుంతలు తొక్కించే శాస్త్ర, సాంకేతిక రంగాలలో అత్యాధునిక ఆవిష్కరణలను స్వీకరించి, అరుదైన అవకాశాలను అందిపుచ్చుకునేందుకు చదువరులను సన్నద్ధపరిచేలా ఉన్నత విద్యను తీర్చిదిద్దిననాడు చదువులు స్వావలంబన సాధకాలవుతాయి. విద్యారంగాన్ని ఆవహించిన కారుచీకట్లను పారదోలేందుకు దార్శనిక దృక్పథం ఎంతైనా అవసరం. రేపటి పౌరుల్లో నిబిడీకృతమై ఉన్న సృజనాత్మక శక్తికి పదునుపెట్టే చదువులు జాతి బంగారు భవితకు అసలైన సోపానాలు.

*–ఆంధ్రభూమి, 2-12-2000*